




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :100 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం 03 ఫిబ్రవరి 2026

# రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది.

**- వైసీపీపై చంద్రబాబు ఫైర్**

**-అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం**

**-ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన**

**-మంత్రులు, టీడీపీ సీనియర్ నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్**

ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, సంయమనం పాటించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతోందన్న చంద్రబాబు.. ఆ పార్టీ ఉచ్చులో పడి టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టిందని, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని అన్నారు. ఈ సందర్భంగా తప్పుచేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో తాము చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా సహజంగానే వైసీపీ నేతలకు నచ్చదని చంద్రబాబు గుర్తుచేశారు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు

# నాకు ఏదైనా జరిగితే లోకేశ్ దే బాధ్యత

**-నారా లోకేశ్ ఆదేశాలతోనే తన ఇంటిపై దాడి జరిగిందన్న జోగి రమేశ్**

**-తనను, తన తమ్ముడిని అక్రమంగా 83 రోజులు జైల్లో పెట్టారని మండిపాటు**

**-తనకు అండగా జగనన్న, వైసీపీ సైన్యం ఉందని వ్యాఖ్య**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లపై మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను 83 రోజులు జైల్లో పెట్టినా మీ కడుపు మంట చల్లారలేదా చంద్రబాబూ? అని ఆయన ప్రశ్నించారు. నారా లోకేశ్ ఆదేశాలతోనే తన ఇంటిపై దాడి జరిగిందని అన్నారు. తనను అంతం చేయాలనే ఆలోచన లేకపోతే దాడి ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. తనకు ఏమైనా జరిగితే లోకేశ్ దే బాధ్యత అని అన్నారు. నీ రెడ్ బుక్ తీసి మడిచిపెట్టుకో అంటూ లోకేశ్ ను ఉద్దేశించి జోగి రమేశ్ అన్నారు. తప్పుడు కేసుతో తనను, తన తమ్ముడిని అక్రమంగా 83 రోజులు జైల్లో పెట్టారని జోగి రమేశ్ మండిపడ్డారు. మమ్మల్ని వేధించి రాక్షసానందం పొందుతున్నారా? అని ప్రశ్నించారు. ఒక కుట్ర ప్రకారమే తన ఇంటిపై దాడి జరిగిందని అన్నారు. మీరు బూతులు తిడితే తప్పులేదు కానీ... మేము ప్రశ్నిస్తే తప్పా? అని నిలదీశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి గూండాలను రప్పించారని ఆరోపించారు. ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ దాడికి దిగిందని అన్నారు. టీడీపీ గూండాలకు పోలీసులు రక్షణ కల్పించారని మండిపడ్డారు. పోలీసుల సమక్షంలోనే తన ఇంటిపై దాడి జరిగిందని అన్నారు. ఆ సమయంలో పోలీసుల చేతుల్లో లాఠీలు కూడా లేవని చెప్పారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు ప్రారంభమయిందని చెప్పారు. తనకు అండగా జగనన్న, వైసీపీ సైన్యం ఉందని అన్నారు. తాను ఎక్కడికీ పారిపోనని చెప్పారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ఉన్నానని... కేసులకు, అరెస్టులకు తాను భయపడేది లేదని అన్నారు. తన ఇల్లు తగలబెట్టి లోకేశ్ దగ్గర మంచి మార్కులు కొట్టేద్దామని కొందరు అనుకుంటున్నారని దుయ్యబట్టారు.



# రాష్ట్రాభివృద్ధికి వైసీపీ వైరస్‌లా మారింది

**: మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు జగన్ ముఠా కుట్రలు చేస్తోందన్న మంత్రి**

**వైసీపీ హయాంలో లడ్డూ కోసం 60 లక్షల కేజీల కల్తీ నెయ్యి వాడారని ఆరోపణ**

**చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతవారైనా శిక్ష తప్పదన్న అనగాని -టీడీపీ ఎజెండా అభివృద్ధి, విధ్వంసం కాదని స్పష్టీకరణ**


4


# అలా చేసినప్పుడు విచారణ తప్పదు..

**-బీఆర్ఎస్ నేతలపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**

**-అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని వ్యాఖ్య**

**-నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదన్న ముఖ్యమంత్రి**

**-బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని వ్యాఖ్య**



అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం నేరాలు చేస్తాం కానీ మమ్మల్ని ఎవరూ ప్రశ్నించవద్దనేలా వారు మాట్లాడటం విడ్డూరమని అన్నారు.నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదని, తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబమే అనుభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అమరవీరుల స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ముఖ్యమంత్రి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని అన్నారు.నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారని అన్నారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారని అన్నారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని రావి నారాయణరెడ్డి చాటి చెప్పారని అన్నారు.ప్రజల నుంచి తిరస్కారం పొందినా నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదని విమర్శించారు. తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించిందని అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయని కేసీఆర్ కుటుంబాన్ని ప్రశ్నించారు



# జనసేన నేతలపై పవన్ కల్యాణ్ అసంతృప్తి!

**-ప్రతిదానికీ నేనే స్పందిస్తుంటే మీరెందుకు ఉన్నట్టు?:**

**-తిరుపతి లడ్డూ కల్తీపై వైసీపీ ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆదేశం**

**-వైసీపీ ట్రాప్‌లో పడొద్దు, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తమ పార్టీ నాయకుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అంశంపైనా తానే స్పందించాల్సి వస్తుంటే ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా మీరెందుకు ఉన్నట్టని మందలించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జరిగిన జనసేన కార్యవర్గ సమావేశంలో ఆయన పార్టీ నాయకులకు కీలక దిశానిర్దేశం చేశారు.ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు బలంగా తిప్పికొట్టడం లేదని పవన్ ప్రశ్నించారు. ఈ కల్తీ వెనుక వైసీపీ నేతలు, కొందరు అధికారుల పాత్ర ఉందని ఆధారాలతో సహా నిరూపించాలని సూచించారు. వైసీపీ నేతలు చేసే ప్రేరేపిత వ్యాఖ్యలకు, బెదిరింపులకు లొంగవద్దని హెచ్చరించారు.

“వైసీపీ నేతలు వేసే ఉచ్చులో పడొద్దు. మీపై, మీ కుటుంబ సభ్యులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. మహిళల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి“ అని పవన్ హితవు పలికారు. విమర్శలకు సిద్ధాంతపరంగా, విషయ పరిజ్ఞానంతోనే సమాధానం ఇవ్వాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, అధికార కూటమిపై సోషల్ మీడియాలో అనవసర వ్యాఖ్యలు చేయకుండా, కూటమి లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఈ ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని పవన్ పిలుపునిచ్చారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జనసేన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కేసీ పల్లె గ్రామ అధ్యక్షులు గా కె. రాజారెడ్డి ఉపాధ్యక్షులుగా రామకృష్ణా రెడ్డి నియామకం

రామసముద్రం పిబ్రవరి 2 అక్షర విజేత

రామసముద్రం మండలం కేసీ పల్లె గ్రామ పంచాయతీ వైసీపీ గ్రామ కమిటీ ఎన్నిక కు ముఖ్య అతిధిగా వైసీపీ మండల అబ్జర్వర్ తట్టిశ్రీనివాసులు రెడ్డి, మదనపల్లి వైసీపీ నాయకులు, మండలం వైసీపీ నాయకులకు ఎంపిపి రమణారెడ్డి, కేసీ పల్లె గ్రామానికి చెందిన వైసీపీ మండల సెక్రటరీ ఈశ్వర్ రెడ్డి కేసీ పల్లె వైసీపీ నాయకులు, కార్యకర్తలు బానాసంచాలు కాలుస్తూ పూమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అధ్యక్షుడుగా కె. రాజారెడ్డి ఉపాధ్యక్షులుగా రామకృష్ణా రెడ్డి, గణేష్ రెడ్డి రైతు అధ్యక్షులు, జయప్ప, యూత్ జి. శివకుమార్ రెడ్డి, రైతు విభాగం రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి నియమతులు అయ్యారు.వీరు మాట్లాడు తూమాకు ఈ పదవి మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త నిసార్ అహ్మద్, వైసీపీ అబ్జర్వర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కేశవరెడ్డి,



ఎంపిపి రమణారెడ్డి, జయరామి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పంచాయతీలో వైసీపీ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతామన్నారు. ప్రతిఒక్కరిని కలుపుకొని పార్టీ కోసం సాయశక్తుల కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కేశవరెడ్డి, ఎంపిపి రమణా రెడ్డి, జయరామిరెడ్డి,తిమ్మాయ్య, కొండూరు కృష్ణారెడ్డి, సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, ఈశ్వర్ రెడ్డి, రెడ్డివీరే గౌడ్, సర్ధార్ బాషా, బుద్దారెడ్డి కృష్ణప్ప, నారాయణ స్వామి, శివ కేసీ పల్లె వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దిగజారుడు రాజకీయాలు,అనుచిత వ్యాఖ్యలు వైసిపి నాయకుల సంస్కృతి

అక్షర విజేత మెంటాడ: గత వైసిపి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు, అక్రమాలు రాచకాలు చేయడంతో రాష్ట్ర ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేసి ప్రతిపక్షానికి కూడా పనికిరాకుండా పక్కన కూర్చో పెట్టారని అయినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదని మండల పార్టీ అధ్యక్షులు చలమూరి వెంకట్రావు అన్నారు. మండలంలోని మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన ధక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను పలకడానికి కూడా పనికిరాని అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి, అంబటి రాంబాబు. అక్రమ నెయ్యితో తిరుపతి లడ్డును అపవిత్రం చేసిన ఫ్లెక్సీలను చూసి సభ్యత కోల్పోయి చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర ప్రజలు పార్టీలకు అతీతంగా రోడ్ల పైకి వచ్చి ఆంబోతో అరుపులు మానాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. అరుకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం మాట్లాడుతూ అల్లర్లు అరాచకాలతో లా & ఆర్డర్ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నది నీ అన్నవరం అన్నారు. వైసిపి పార్టీ మునుగడ పాతిపెట్టుకుపోతుందనే అక్కసుతో మతిభ్రమించి ఇలాంటి పిచ్చి కూతలు కూస్తున్నారని మరొక్కసారి ఇటువంటి హేయమైన చర్యలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు. టిడిపి సీనియర్ నేత పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లి ముసలి నాయుడు మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కు ఆవులు లేకుండా ఆవు పాలు లేని డైరీ కి నెయ్యికి ఆర్డర్ ఇచ్చి పలు రసాయనాలతో సృష్టించిన నెయ్యిని వాడి తిరుపతి పవిత్రతను దెబ్బతీయటంతో దేవుని ఆగ్రహానికి గురై వైసీపీ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేసిన వైసిపి పార్టీకి బుద్ధి రాలేదని, వైసిపి పార్టీ భూస్థాపితం అయిపోతుందని పిచ్చి పట్టి మాజీమంత్రి అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేశాడని, మాకు మా పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటువంటి సంస్కృతిని నేర్పలేదని న్యాయంగా చట్టబద్ధంగా వ్యవహరించడం మా పార్టీ ధ్యేయమని అన్నారు. ఇకమీదట ఇటువంటి పిచ్చి కూతలు కూస్తే పరిణామం దారుణంగా ఉంటుందని మెంటాడ మండల పార్టీ నాయకులు ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రెడ్డి ఆదినారాయణ, సింహాచలం మండల పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## సీతారావమ్మ కునివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

ఎండుగుంపాలెం అక్షర విజేత

నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం వాస్తవ్యులు, సి ఎం వాయిస్ ఎడిటర్ (సెక్రటేరియట్ సీనియర్ జర్నలిస్ట్) నందిగం కోటేశ్వరరావు తల్లి సీతారావమ్మ గతనెల 19న స్వర్గస్తులైనారు. వారి పెద్దకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్





# దైవ సేవకులు పీజే దాసన్ మృతి

అక్షర విజేత. దేవరపల్లి

దైవ సేవకులు. గణపవరం మండలం భువనపల్లి గ్రామంలో షా లేమ్ ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పల్లెకొండ పి జై దాసన్ అనారోగ్యంతో రాయవల్లూరు సిఎంసి.హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఆయన స్వగృహమైన భువనపల్లిలో సోమవారం భూస్థాపన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి. తెలంగాణ రాష్ట్రం నుండి దైవజనులు పాల్గొని చేసిన సేవలను కొని ఆడారు. హెబ్రోను సహవాస దైవజనులు. మీ కుటుంబ సభ్యులు. సంఘ సభ్యులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పల్లికొండ డాసన్ సేవకుడుగా ఉంటూ, అస్సాం, త్రిపుర, రాజస్థాన్, వంటి రాష్ట్రాలలో ను నేపాల్ దేశశీ లో దేవుని సువార్త నిమిత్తము జైలు జీవితం గడిపారు. టీవీ వర్తమానికులు కల్వరి దర్శనం జైపాల్ (చెన్నై) రేలంగి విలియంకేరి. తోయవ్వన దశలో మంచి డెడికేషన్ తో పట్టుదలతో సువార్త పరిచర్య చేశారు.మ్యారేజ్ చేసుకోకుండా పౌల్ తరహా సేవలో ఉండే ఆయన కు వివాహం అనంతరం యోబు మాదిరి కష్టాల్లో చుట్టి ముట్టినా దేవుని పరిచర్య ను విడిచి పెట్టలేదు మిషనరీ పరిచర్య చేస్తూ సువార్త అందని ప్రాంతాలలో ఆయన క్యాంప్స్ కండక్ట్ చెయ్యడం, ఫ్రెండ్స్ అండ్ రెలిటివ్స్ అంటూ కుటుంబపరంగా సువార్త కూడికలు ఏర్పాటు చేసేవారుఫ్యామిలీ, ఫ్రెండ్స్.గ్రూప్ ల ద్వారా సువార్తను ఆయన అందించేవారు. పీజే దాసన్ మృతితో భువనపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# చంద్రబాబు ఎప్పటికీ మచ్చలేని చంద్రుడే :- ప్రత్తిపాటి

**- సూర్యచంద్రులు గతి తప్పరన్నది ఎంత నిజమో.. చంద్రబాబు తప్పు చేయరన్నది అంతే నిజం**

**- అధికార పొగరుతో నాడు జగన్ టీడీపీపై మోపిన నేరాభియోగాలు.. తప్పుడుకేసులు నేడు విచారణ సంస్థల సమగ్ర దర్యాప్తుతో పటాపంచలు అవుతున్నాయి**

**- కల్తీ నెయ్యి కేసు తనకు, తన పార్టీకి భారీ డిఫెక్ట్ అవుతుందనే జగన్... అంబటి, జోగిలను చంద్రబాబు, లోకేశ్ లపైకి ఉసిగొల్పాడు. మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట అక్షర విజేత

" పక్కా పథకం, ప్రణాళికతో తన విద్వేష రాజకీయాల్లో భాగంగా, అధికారంలో ఉన్నానన్న పొగరుతో నాడు జగన్... టీడీపీ అధినేత చంద్రబాబు సహా, నాతోపాటు పార్టీ ప్రధాన నాయకులపై మోపిన అభియోగాలు, తప్పుడు కేసులు నిలబడవని నాడే చెప్పాం. కాలగమనంలో జగన్ కపట రాజకీయాలు దూదిపింజల్లా తేలిపోతాయని అప్పుడే ప్రజలకు తెలియచేశాం. టీడీపీ నిర్మూలనే లక్ష్యంగా, వైకాపా ప్రభుత్వం నిరాటకంగా ఐదేళ్లపాటు సాగించిన కక్షసాధింపులు, కుట్రలు నేడు విచారణ సంస్థల సమగ్రదర్యాప్తులో పటాపంచలవుతున్నాయి. స్కిల్ కేసు విచారణలో భాగంగా నాడు సిట్ చంద్రబాబు పాత్రకు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని తప్పుపట్టిన వైసీపీనేతలు.. నేడు ఈడీ క్లీన్ చిట్ కు ఏం వక్రభాష్యాలు చెబుతారు? చంద్రబాబు ఎప్పటికీ మచ్చలేని చంద్రుడే అన్నది జగమెరిగిన సత్యం, సూర్యచంద్రులు గతితప్పరు అన్నది ఎంత నిజమో.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పు చేయరు అన్నది అంతే నిజం. ఈ వాస్తవం గ్రహించకుండా నాడు అధికార మదంతో జగన్ తన అవినీతి మకిలను చంద్రబాబుకు ఆపాదించే ప్రయత్నం చేసి, కొరివితో తల గోక్కున్నాడు.కల్తీనెయ్యి కేసు ఎఫెక్ట్.. తనకు డిఫెక్ట్ కాకూడదనే జగన్.. అంబటి, జోగిలను ఉసిగొల్పాడుకుట్ర కుతంత్రాలు, విద్వేష విధ్వంసాలే కేంద్రంగా, రాష్ట్ర వినాశనమే లక్ష్యంగా జగన్ సాగిస్తున్న క్రిమినల్ పాలిటిక్స్ ను ప్రజలు ఎప్పటికీ విశ్వసించరని మరోసారి రుజువైంది. కూటమి ప్రభుత్వ సుస్థిరపాలన, సమగ్రాభివృద్ధికి అడ్డుకట్ట వేయడండ పెట్టుబడులు ఆకర్షణలో రాకెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న చంద్రబాబును నిలువరించడం జగన్ తరం కాదు. కల్తీనెయ్యి వ్యవహారం ఎఫెక్ట్ ..తనకు, తన పార్టీకి భారీ డిఫెక్ట్ కాకూడదనే తన మురికి రాజకీయాల్లో భాగంగానే జగన్.. ఉన్నపళంగా మాజీమంత్రులు అంబటి, జోగిలను చంద్రబాబు, లోకేశ్ లపైకి ఉసిగొల్పాడు. ఈ వాస్తవం ప్రజలు గ్రహించారు కనుకే టీడీపీశ్రేణుల ఆగ్రహానికి జతకలిసి, వైసీపీ శ్రేణుల కవ్వింపు చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టారు. బడ్జెట్లో చంద్రబాబు సంకల్ప సాకారానికి మోదీ తనవంతు సహకారం అందించారు..



విజన్ -2047 లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలు, ఆవిష్కరణలకు కార్యరూపమిచ్చేలా తాజా బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు జరిగాయి. హైస్పీడ్ రైల్ కారిడార్లు, తయారీ రంగాలకు ప్రోత్సాహకాలు, ఎం.ఎస్.ఎం.ఈల బలోపేతానికి సహకారం వంటి నిర్ణయాలతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఏపీ ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చారు. బడ్జెట్లో దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన మోదీ దూరదృష్టి.. చంద్రబాబు భవిష్యత్ సంకల్పాన్ని తప్పకుండా సాకారం చేస్తుంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

# మెంటాడలో ఉచిత వైద్య శిబిరం

అక్షర విజేత మెంటాడ: మండల కేంద్రమైన మెంటాడ గడ్డి చింతచెట్టు ఆవరణలో సోమవారం డాక్టర్ బి ,ఎస్, ఆర్ హాస్పటల్ శ్రీనివాస నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ఎండి బెల్లాన లక్ష్మీనారాయణ హాజరయ్యారు డాక్టర్ ప్రవర్ధన్, డాక్టర్ శ్రీ లక్ష్మి 180 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు దగ్గు జలుబు తలనొప్పి కీళ్ల నొప్పులు, గుండె జబ్బులు దీర్ఘకాలిక వ్యాధులుకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రెడ్డి రాజగోపాల్, గంటి అప్పలనాయుడు, గురజాన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి ఎద్దడి లేకుండా చేయాలి

## -క్రాష్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన ఎంపీపీ

అక్షర విజేత మెంటాడ: మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం క్రాస్ ప్రోగ్రాం జెండాను ఊపి ఎంపీపీ రెడ్డిసన్యాసినాయుడుప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సన్యాసినాయుడు మాట్లాడుతూ రానున్న వేసవికాలం ని దృష్టిలో పెట్టుకొని మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చేయాలని రక్షిత మంచినీటి పథకం అధికారులకు ఆయన సూచించారు.పలు గిరిజన గ్రామాలకుబోరు బావులు లేని పరిస్థితి ఉంది. రక్షిత మంచినీటి పథకం ద్వారా బోరుబావులు మంజూరు చేసి తాగునీటి ఎద్దడి లేకుండాచూడాలన్నారు. గ్రామాల్లో బోరుబావులు మరమ్మత్తులు గురైతే వాటిని బాగు చేసి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్ రావు, జిల్లా ప్రాదేశికసభ్యులు ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, చింతలవలస సర్పంచ్ కలిశెట్టి సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నాదెండ్లలో ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు

నాదెండ్ల అక్షర విజేత

నాదెండ్ల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ నందికుంట విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జరిగే ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు బల ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా ఈరోజు 2 పళ్ళ విభాగానికి పోటీ జరుగుతుంది. ఈరోజు ముఖ్య అతిథిగా చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు చేతులమీదగా ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నాదెండ్ల పి ఏ సీ యస్ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, నాదెండ్ల యస్ ఐ వెంకటేశ్వరరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనటం జరిగింది.ఈ విభాగంలో మొత్తం 10 జతలు ఎడ్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# వై ఎస్సార్సీ పీకి కార్యకర్తలే వెన్నుముక

రామసముద్రం పిబ్రవరి 2 అక్షర విజేత

రామసముద్రం మండలంలోని చౌక్కాండ్ల పల్లె, మూగవాడి, కేసీపల్లె గ్రామ పంచాయతీ గ్రామ కమిటీ ల అధ్యక్షులు నియామకాలకు ప్రకడించడానికి సోమవారం వైసీపీ మండలం అబ్జర్వర్ కత్తి శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. వీరికి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, స్టేట్ వైసీపీ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న బానాసంచాలు కాలుస్తూ పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. తట్టి శ్రీనివాసులు రెడ్డి, మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని కష్ట కాలంలో ఉన్న వారికి భవిష్యత్తులో ప్రాధాన్యతమిస్తామని, పార్టీని వీడిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకొనే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. పలు పంచాయతీలలో నిర్వహించిన వైసీపీ మండల నేతలు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించి మండలంలోని ప్రతి గ్రామంలో అన్ని వర్గాల వారికి గ్రామ స్థాయి కమిటీల్లో అవకాశం కల్పిస్తామన్నారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అనుబంధ సంఘాలు ఏర్పాటు చేసి మండలానికి 1000,నుంచి 2000గ్రామ కమిటీ సభ్యులను నియమిస్తామని వెల్లడించారు. దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన ప్రాంతీయ పార్టీగా వైసీపీ పార్టీకి గుర్తింపుదన్నారు. 2024 లో నిర్వహించిన ఎన్నికల్లో తమపార్టీ ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లు సాధించగా మూడు పార్టీలతో కూటమి 50 శాతానికి మించి సాధించిలేకపోయిందన్నారు. మూడు పంచాయతీ ల గ్రామ కమిటీ అధ్యక్షులు గా చౌక్కాండ్ల పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు గా గంగప్ప, ఉపాధ్యక్షులుగా రామకృష్ణా రెడ్డి, ముగవాడి గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులుగా ముక్తార్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా మధుసూదన్ రెడ్డి, కెసిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు గా కె. రాజారెడ్డి, ఉపాధ్యక్షులుగా రామకృష్ణా రెడ్డి నియామతులయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా



కేశవరెడ్డి, రమణారెడ్డి,గెవన్న జయరామిరెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు తిమ్మయ్య, కొండూరు కృష్ణారెడ్డి,రెడ్డెప్ప నాయుడు కేసీ పల్లె ఈశ్వర్ రెడ్డి,యూత్ కన్వీనర్ బాలాజీ, రెడ్డివీరేగౌడ్,సర్దార్ బాషా, పురాండ్లపల్లె ఈశ్వర్ రెడ్డి, రాధారెడ్డి, తిమ్మారెడ్డి,రాజారెడ్డి,మున్వర్ బాషా, సోమశేఖర్, బుడ్డారెడ్డి,కృష్ణ ప్ప, నాగప్ప, కొమ్ము నారాయణ స్వామి, శివ,శ్రీరాములు, రెడ్డెప్ప,గుండ్ల పల్లె వెంకటేష్, రెడ్డెప్ప, చిన్నప్ప, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ కుష్టు వారిపై అవగాహన కార్యక్రమం.

రామకుప్పం అక్షరవిజేత

రాష్ట్రంలో కుష్టు రోగ నివారణ లక్ష్యంగా ప్రజలందరూ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండి రాష్ట్రాన్ని కుష్టు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి తమ సహాయ సహకారాలు అందించాలని రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మాజీ సర్పంచ్ సీతాపతి పేర్కొన్నారు. సోమవారం వారు రామకుప్పం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం మరియు ఆరోగ్య శాఖ పనిచేస్తుందని వీటికి అనుగుణంగా ప్రజల్లో మరియు ముఖ్యంగా విద్యార్థుల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడ లేని విధంగా సంజీవిని పథకాన్ని అమలు చేసి ఎలాంటి వ్యాధులు ఉన్న వాటిని గుర్తించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది అన్నారు.కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల మరియు వారి కుటుంబం పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారిని మనతో సమానంగా గౌరవించాలని కుష్టు వ్యాధిగ్రస్తులు ఉన్న లేక అలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు ఉంటే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చి వారి జీవితాల నుండి కుష్టు వ్యాధిని దూరం చేయడానికి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీ. రామకృష్ణప్ప ,మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను, కుప్పం నియోజకవర్గ



తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అవినాష్ రెడ్డి ,ఎస్ఎంసి చైర్మన్ శ్రీరాములు,చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ధనుంజయులు, ఆరోగ్య సిబ్బంది మస్తాన్ భాష, శోభారాణి, ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు

# హోంశాఖమంత్రి అనితాను కలిసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు



శ్రీశైల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా సోమవారం శ్రీ స్వామివారి దర్శనార్థం విచ్చేసిన హోంమంత్రి వంగలపూడి అనితాను శ్రీశైలం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎలకపాటి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఘనంగా బాలాజీ జన్మదిన వేడుకలు





తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిఆర్ఓ, సీనియర్ జర్నలిస్ట్, స్వర భరత్ చానల్ అధినేత యు. బాలాజీ జన్మదిన వేడుకలను ప్రెస్ క్లబ్, జనసేన నాయకులు సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ బాలాజీ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్, జనసేన నాయకుల ఆధ్వర్యంలో హేమాద్రి టిఫిన్ సెంటర్ వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగ సురేష్, కోశాధికారి బూర్గుల భాను శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సరికొండ రవికుమార్ రాజు, మేక ఆదినారాయణ, సామన చంద్రశేఖర్, జనసేన నాయకులు పుల్లా బాబి, సజ్జ సుబ్బు, రుద్ర రమేష్, దారబంధం సురేష్, ద్వారాబంధం సురేష్ పాల్గొన్నారు

# రాష్ట్రంలో అరాచక పాలన

## -వైసీపీ నాయకుల తీవ్ర ఆగ్రహం



తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు పై కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ యువత పట్టణ మాజీ అధ్యక్షుడు చిటికెన ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొన్నారు. పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు గుండుమోగుల నాగు మాట్లాడుతూ మాజీ మంత్రుల ఆస్తులపై అల్లరి మొక్కలు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడుతూ సుపరిపాలన సాగించాలని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు వ్యవహారాన్ని తెరమీదకి తీసుకువచ్చి ప్రజల్లో వైసిపి పార్టీని చులకన చేయాలని భావనతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు మన దేశంతో పాటు అనేక దేశాల ప్రజలు అత్యధిక మంది తిరుమల శ్రీనివాసుని కొలుస్తారని వారు మనోభావాలు దెబ్బతినే విధంగా వాళ్ళ ప్రవర్తన ఉందని ఎద్దేవా చేశారు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎటువంటి జంతు అవశేషాలు లడ్డులో లేవని తెలిపారని అన్నారు ఫ్లెక్సీలు వ్యవహారంలో అంబటి ప్రశ్నించడానికి వెళితే ఆయనపై మూకుమ్మడి దాడి చేస్తే ఆవేశాలు పెరిగి అక్కడ ఉన్న వారిని మాత్రమే దుర్భాషలాడేరు తప్ప చంద్రబాబు నాయుడును కాదని అంబటి కూడా తెలిపినట్టుగా వారు అన్నారు దాడిని ఖండిస్తూ మనం జనారణ్యంలో ఉన్నామే గాని వనరణ్యం లో లేమని అన్నారు మనుషులుగా పుట్టిన మనమంతా మానవత దృక్పథంతో వ్యవహరించాలని తెలిపారు ఇప్పుడు మీ ప్రభుత్వం ఉండొచ్చు తరువాత ప్రభుత్వం మారొచ్చు కానీ ఎవరైనా ప్రజా క్షేత్రంలో హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు చిటకన ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బీసీలు ఆ పార్టీకి వెన్నుముక అని అంటారని మరి బిసి మంత్రి అయినా జోగి రమేష్ పై దాడినీ తన ఒక బీసీ వర్గానికి చెందిన వాడిగా తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు ప్రతి బీసీ సోదరుడిని కలిసి మేము జోగి రమేష్ కు అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో సుచిత్ర రెడ్డి, వెలనాటి సత్తిబాబు, కట్ట నాగరాజు, కాశీ విశ్వనాథ్ ,బుల్లి ఎంకన్న, చిటకన కృష్ణ, బత్తిని గణేష్, భాస్కర్, ఫ్లెక్సీ రాజు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## పాత్రికేయుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి

## వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ హామీ!

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:పాత్రికేయుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్ళి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) హామీ ఇచ్చారు.

ఎ.పి.ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ప్రచురించిన "మీడియా డైరీ - 2026" ను సోమవారం ఆయన తాడేపల్లిగూడెంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) మాట్లాడుతూ చిరకాలంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య అపరిష్కృతంగా మిగిలిపోవడం బాధాకరమని అన్నారు. సమస్య పరిష్కారం కోసం తనవంతు సహకారం అందచేస్తానని , త్వరలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి పాత్రికేయుల ఇళ్ల స్థలాల సమస్యను విన్నవిస్తానని వలవల హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ తరపున రాష్ట్రంలో తొలిసారిగా మీడియా డైరీ ప్రచురించడం అభినందనీయమని, రాజకీయ నేతలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవసరమైన మీడియా సమాచారం అంతా డైరీలో పొందుపరచడం హర్షణీయమని వలవల మల్లికార్జునరావు అన్నారు.

ఎ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సతీష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘాలు పోరాడుతున్నాయని , తమకు అన్నివర్గాల ప్రజలు అండదండగా ఉండాలని కోరారు.

కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆకాశపు స్వామి, ఐజేయూ జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్, సీనియర్ పాత్రికేయులు పెద్దొజు మురళి, గారపాటి ప్రసాద్, కొడాలి రమేష్ బాబు, కాసాని వెంకటరత్నం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పట్నాల రాంపండు, నాయకులు పాతూరి రాంప్రసాద్, కీలపర్తి వెంకట్రావు, పరిమి రవికుమార్, గురుజు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల ఎ.పి.యు.డబ్ల్యూ.జే.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన యడ్లపల్లి మురళీకృష్ణ ను, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పాలడుగు సతీష్ ను ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు సన్మానించారు



## జన సైనికులకు అండగా ఉంటా- ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

ఇటీవల గుండెపోటుతో మరణించిన జనసైనికుడు కత్తెర రమేష్ కుటుంబానికి శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సొంత నిధులు లక్ష రూపాయల ఆర్థిక సహకారం అందజేశారు. తాడేపల్లిగూడెం మండలం, పెదతాడేపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుల అన్నవరం మాట్లాడుతూ జనసేన కార్యకర్త కుటుంబానికి పెద్ద మనసుతో సహకారం అందజేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి అన్ని విధాల సహకారం అందిస్తున్న బొలిశెట్టి శ్రీనివాస్ గొప్ప ఔదార్యం ఉన్న వ్యక్తి అని అన్నారు. రమేష్ కుటుంబానికి అవసరమైన సహకారం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కడప ప్రసాద్, పెట్టాడు పెళ్లి సర్పంచ్ పోతుల అన్నవరం,పెదతాడేపల్లి సొసైటీ చైర్మన్ వేంకట కృష్ణ, ఎంపీటీసీ గోవిందు, టిడిపి నాయకులు వాడపల్లి సుబ్బరాజు,పసల కొండ, మద్దిపాటి ధర్మేంద్ర పాల్గొన్నారు.

## పోలవరం నిర్వసితుల కుటుంబం లో 18సంవత్సరలు నిండిన 374మంది ఆడ పిల్లలు ఆర్ &ఆర్ ప్యాకేజీ ఇపించమని అడ్మినిస్టేటర్ కలసిన బాధితులు



అక్షర విజేత జీలుగుమిల్లి ఏలూరు జిల్లా

పోలవరం మండలం 19 గ్రామాలు పెండ్లి అయిన వారిని డేటా నుండి తొలగించారు. 2013 చట్టప్రకారం సోషల్ ఎకనామిక్ సర్వే ఉన్న ఎవరిని తీయకూడదు అని జీవోలో ఉన్నది కాబట్టి పెండ్లి అయినా గ్రామంలో లేకపోయినా ఎక్కడ ఉన్నా ప్యాకేజీ ఇవ్వాలని ఈరోజు కలవడం జరిగినది. అయితే పోలవరం అడ్మినిస్ట్రేటర్ త్వరలో ఆరెండర్ ఆఫీసర్ వారికి దృష్టికి తీసుకెళ్లి ఎంపీడీవో తహసిల్దార్ వీరు ద్వారా గ్రామసభలు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగినది.

# శ్రీ మహాలక్ష్మి అవతారంలో శ్రీలక్ష్మి జనార్ధనస్వామి

రామసముద్రం పీబ్రవరి 2 అక్షర విజత

రామసముద్రం మండల కేంద్రంలో అతిపురాతన ఆలయం లో కొలువైన శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామి వారు శ్రీ లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి బటర్, కులశేఖర్ బటర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు, పంచామృతభి షేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి స్వామి వారిని భక్తులకు దర్శన బాగ్యం కల్పించి తీర్థప్రసాధాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి దర్శించుకున్నారు.

## నిర్ణీత సమయంలో సర్వేలు పూర్తి చేయాలి

వలేటివారిపాలెం

స్వర్ణ గ్రామం లో పనిచేసే ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎంపీడీవో వై శంకరరావు సిబ్బందికి సూచించారు. సోమవారం మండలంలోని బడే వారి పాలెం, నేకునాంపురం, పోలినేని పాలెం, అంక భూపాలపురం గ్రామాల్లో యు ఎఫ్ ఎస్ సర్వే, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు నారాయణరావు, రాంబాబు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కౌన్సిల్లో అవకాశం కల్పించండి

## -ఫోరెన్సిక్ వైద్యులు డాక్టర్ రంగయ్య

తాడేపల్లిగూడెం, (భీమవరం) అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: త్వరలో నిర్వహించే మెడికల్ కౌన్సిల్ ఎన్నికలలో తాను పోటీ చేస్తున్నాని జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు ప్రతి ఒక్కరు తొమ్మిదో తేదీన నిర్వహించే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని ఫారోన్సిక్ వైద్య నిపుణులు డాక్టర్ కేవైసీ రంగయ్య కోరారు. గతంలో 2006లో ఏపి మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు జరిగాయని ప్రస్తుతం ఈనెల 9న జరుగుతున్నా యని, ఈ ఎన్నికలలో 13 పోస్టులకు గాను 84 మంది పోటీ పడుతున్నారన్నారు. అందులో తను పోటీ చేస్తున్ననాని తనను ప్రభుత్వ మెడికల్ కాలేజిలో ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నానని డాక్టర్స్ సంఘాల్లో కూడా పనిచేశానన్నారు. అవకాశం కల్పిస్తే ప్రభుత్వ వైద్యులు, ప్రయివేట్ వైద్యుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తనను గెలిపించి అవకాశం కల్పించాలనర్నారు.

సేవ చేసుకునే అవకాశం అందరికీ రాదని కొంతమందికే ఆ అవకాశం ఉంటుందని దయచేసి అలాంటి అవకాశన్నీ తనకు కల్పించాలని రిజిస్టర్డ్ ప్రాక్టీషనర్ల వైద్యులకు ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్, ఏపీఎంసీ అన్నికల అభ్యర్థి డా.వై కె సీ రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ) పోర్టల్ ద్వారా ఆన్లైన్ ఓటింగ్కు ప్రాధాన్యతను పొందడానికి, దయచేసి మీ మొబైల్ ఇ-వెరిఫికేషన్ను పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రతి రిజిస్టర్డ్ వైద్యులు ఇ-వెరిఫికేషన్ను పూర్తి చేసుకొని ఏపీఎంసి ఆన్లైన్ ఓటింగ్ ప్రక్రియలో సులభంగా పాల్గొని తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుకున్నారు ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు 2016-2018 డాక్టర్ అప్పారావు పథకానికి ఐఎంఏ కార్యదర్శి, ఐఎంఏ సంయుక్త కార్యదర్శి, ఐఎంఏ కోశాధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ నుండి ఏబీసీడీ-1 అవార్డు 2016 (ఉత్తమ నేర పరిశోధన



కోసం )అవార్డు పొందానని గుర్తు చేశారు. ఏపీఎంసీ ఇ-ఓటింగ్ లో మీ అమూల్యమైన ఓటును తనుకు వేసి, మీకు సేవ చేసుకుని అవకాశం కల్పించాలని డాక్టర్ వై.కె.సి. రంగయ్య అందరికీ విజ్ఞప్తి చేశారు.

# అక్షర విజేత తెలుగు జాతీయ దినపత్రిక వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు





గణపవరం అక్షర విజేత

గణపవరం గ్రామం లోని అక్షర విజేత తెలుగు జాతీయ దినపత్రికనూతన క్యాలెండర్ 2026ఆవిష్కరించారు గణపవరం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అక్షర విజేత తెలుగు జాతీయ దినపత్రిక చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రిపోర్టర్ పి మనోహర్ ఆధ్వర్యంలో గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాట్రుశ్రీనివాసరావు, జంపని వెంకటేశ్వరరావు, జిల్లాతెలుగు యువత నాయకులు నన్నపనేని టరిష్ , పెదవల్లి రామయ్య వారి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయబడింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పక్షాన మాట్లాడే సుదీర్ఘకాల పత్రిక అక్షర విజేత తెలుగుజాతీయ దినపత్రిక అని నిరంతరం ప్రజలకు జరిగే అన్యాయాన్ని విశ్లేషించే రూపకర్తలో పత్రిక ప్రాప్తంగా ఉంటుందని ఈ పత్రిక మున్ము నందు కాలంలో ఉన్న త్రికారాలకు ఆరోలించాల ని అధ్యాపకు యాజమాన్యనికి పత్రిక విలేకరులకు శుభాకాంక్షలు



తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాట శ్రీనివాసరావు , వడ్లమూడి శ్రీకాంత్ పాల్గొన్నారు

# రాష్ట్రాభివృద్ధికి వైసీపీ వైరస్‌లా మారింది:

రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి, అశాంతిని రెచ్చగొట్టేందుకు వైసీపీ అధ్యక్షుడు జగన్, ఆయన 'సైకో ముఠా' కుట్రలు పన్నుతున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రంగా ఆరోపించారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా బూతులు తిట్టడం, కులాలు-మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందడమే జగన్ సిద్ధాంతమని ఆయన విమర్శించారు. రాష్ట్రాభివృద్ధికి, తెలుగు ప్రజల అభివృద్ధికి జగన్ ఒక వైరస్‌లా మారారని మండిపడ్డారు.

**లడ్డూలో 60 లక్షల కేజీల కల్తీ నెయ్యి**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో భారీ కుంభకోణం జరిగిందని అనగాని సంచలన ఆరోపణలు చేశారు. చుక్క పాలు కూడా వాడకుండా, జంతువుల కొవ్వుతో తయారు చేసిన 60 లక్షల కేజీల కల్తీ నెయ్యిని వినియోగించారని తెలిపారు. ఇదే విషయాన్ని సెట్ నివేదిక స్పష్టం చేసిందని, కానీ వైసీపీ నేతలు రిపోర్టులను తారుమారు చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

ఈ కల్తీ నెయ్యి వ్యవహారంలో దొరికిపోయిన దొంగ భూమన కరుణాకర్ రెడ్డి అని, ఇప్పుడు తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి తిరుపతిలో ఫ్లెక్సీలతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయినా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని, 'యథా రాజా తథా ప్రజా' అన్నట్టు జగన్‌ను చూసి భూమన, అంబటి వంటి నేతలు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

**అభివృద్ధే టీడీపీ ఎజెండా**

విధ్వంసం సృష్టించడం కాదని, అభివృద్ధే టీడీపీ అజెండా అని అనగాని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రోజుకు 20 గంటలు రాష్ట్రం కోసం పనిచేస్తున్నారని, పోలవరం, అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం శుభపరిణామమని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, జగన్, ఆయన ముఠా రాక్షసుల్లా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన తోట చంద్రయ్య, అమర్ అనే బాలుడి హత్య కేసుల్లో బాధితులకు న్యాయం చేస్తామని, ప్రభుత్వపరంగా ఆ కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, దాడులు చేయడం మన పార్టీ సంస్కృతి కాదని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. తప్పు చేస్తే పార్టీతో సంబంధం లేకుండా ఎంతటివారైనా చట్ట ప్రకారం శిక్ష అనుభవిస్తారని హెచ్చరించారు. వైసీపీ బూతు రాజకీయాలను, కుట్రలను ప్రతి వేదికపై ఎండగడతామని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి

రేపల్లె . 2.26ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ రేపల్లె డివిజన్లోని రేపల్లె ఏ ఊరు నియోజకవర్గాల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి కోరారు సోమవారం నాడు రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించుట జరిగినది సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు రేపల్లె మున్సిపాలిటీ నుండి నిర్మల జ్యోతి అనువారు వారి వీధి నందు డ్రైనేజీ సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుతూ

భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామం నుండి ముమ్మినేని నాగేశ్వరరావు అనువారు గ్రామం నందు గల తన భూమిని సర్వే చేయవలసిందిగా కోరుతూ

అమృతలూరు మండలం మూల్పూర్ గ్రామం నుండి తెనాలి శామ్యూల్ పౌల సన్ వారు కరెంట్ స్తంభములను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ .

రేపల్లె మున్సిపాలిటీ నుండి ఓలేటి పార్టీష్ బాబు అనువారు తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ

కొల్లూరు మండలం దోనేపూడి గ్రామము నుండి బర్రా సత్యనారాయణ అను వారు వారి ఇంటికి ఇంటి పన్ను మంజూరు చేయవలసిందిగా కోరుతూ

కొల్లూరు మండలం తోకలవారిపాలెం గ్రామపంచాయతీ నుండి పూలపాటి చిట్టెమ్మ అనువారు వారి ఇంటికి ఇంటిని వేసినా స్థలం పట్టా మంజూరు చేయవలసిందిగా కోరుతూ

రేపల్లె మండలం పేటేరు గ్రామపంచాయతీ నందు ఆంజనేయ స్వామి కాలనీలో వేసిన సిసి రోడ్డు ను నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేసినారని వాటి మీద చర్య తీసుకోవాల్సిందిగా కోరుతూ

. కొల్లూరు మండలం దోనేపూడి గ్రామ నివాసి అయిన వెనిగళ్ళ సత్యనారాయణ అనువారు వారి పొలాల పక్కన చేపల చెరువులు ఉండటం వలన వారి పొలాలు యొక్క పంట దిగుబడి తగ్గినదని దానికి నష్టపరిహారం మంజూరు చేయవలసిందిగా కోరుతూ భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామ నివాసి అయిన చీకటి దానియేలు అనువారు తను డ్వాక్రా గ్రూపు నందు నగదు చెల్లించి ఉన్నానని, తిరిగి మరల బ్యాంకు వారు నగదు చెల్లించవలెనని చెప్పినారని సదరు అర్జీ పై చర్య తీసుకోవలసిన గా కోరుతూ

నిజాంపట్నం మండలం పల్లపట్ల గ్రామ నివాసి అయిన పేర్ల సుజాత అనువారు రిసర్వే నందు తన భూమి తగ్గినదని తన భూమిని సర్వే చేసి ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా కోరుతూ

రేపల్లె మున్సిపాలిటీ నుండి దామెర్ల శ్రీనివాసరావు అను వారు మున్సిపాలిటీ నందు గల తన స్థలమును సర్వే చేయవలసిందిగా కోరుతూ

మొత్తం 11 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు



# ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎస్సై అఖిలేష్ కుమార్



కే నాగలాపురం

గూడూరు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం కే నాగలాపురం ఎస్సై అఖిలేష్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య వారిదిగా విలేకరుల ది ముఖ్యపాత్ర అని అన్నారు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు విలేకరులకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలని వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు ఎస్ఎం దౌలత్ ఖాన్ గౌరవ అధ్యక్షుడు శరత్ బాబు కార్యదర్శులు మహబూబ్ బాషా అబ్దుల్ లతీఫ్ గౌరవ సభ్యులు ఇస్మాయిల్ ఎర్రన్న ఈసాక్ తదితరులు పాల్గొన్నారు

# తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గుడ్లూరు, మండల కేంద్రమైన గుడ్లూరు తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో వీఆర్వో ఇండ్ల చలమారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, ఏఎస్ ఓ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది రామయ్య, దిలీప్, శ్రీనివాసులు,, ఏవో కల్పన, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, టైపిస్ట్ సాయి, వీఆర్ఏ నరసింహం, రిటైర్డ్ విఆర్ఓ నూతలపాటి వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షులు ఇన్నమూరి సుధాకర్ పాల్గొన్నారు

# నేటి నుంచి సామాజిక తనిఖీ గ్రామ సభలు

వలేటివారిపాలెం మండలంలో 2024- 2025 లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలించిన అనంతరం గ్రామసభలను నిర్వహిస్తున్న ఎంపీడీవో శంకరరావు చెప్పారు. 3న కలవల్ల, 7న శాఖవరం, 9న పోకూరు, 15న శామీర్ పాలెం, 16న కొండ సముద్రం, 21న జమీన్ ఉప్పలపాడు, 23న వలేటివారిపాలెం గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో చెప్పారు.

# అనివేటి మండప నిర్మాణానికి రూ 25116/-లు విరాళం

కందుకూరు, :, కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ అనివేటి మండప నిర్మాణ పనులు జరుగుతున్నాయి. భక్తులు తమవంతుగా విరాళాలు అందజేస్తున్నారు. సోమవారం కీర్తిశేషులు శెట్టి చిన మాల కొండయ్య ధర్మపత్ని కోటమ్మ ల జ్ఞాపకార్థం వారి మనవళ్లు శ్రీకాంత్ భరత్ వంశీ లు రూ 25116/-లు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మంచిరాజు మురళీమోహన్ కు అందజేశారు. శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబాలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని మంచిరాజు మురళి ఆకాంక్షించారు

# భక్తిశ్రద్ధలతో అఖండ లలితా సహస్ర పారాయణం

కందుకూరు, కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి సోమవారం ఉదయం 10 గంటల వరకు 24 గంటలపాటు లలిత సహస్రనామ పారాయణం భక్తులచే పారాయణం జరిగింది. ఆదివారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పారాయణ కార్యక్రమం ప్రారంభించారు. సోమవారం ఉదయం గంటలకు 24 గంటల లలితా సహస్రనామ పారాయణం ముగిసింది. పారాయణం లో పాల్గొన్న భక్తులకు శ్రీ గాయత్రీ కళాశాల చైర్మన్ సిహెచ్ రామకృష్ణ ప్రసాదాలు పంపిణీ చేశారు.వీరితో పాటు కోవూరు రోడ్డు నందు ఉన్న శ్రీలక్ష్మి హోటల్ వారు సోమవారం ఉదయం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అమ్మవారి కుంకుమను అందజేశారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు,

లింగసముద్రం మండలం ఆర్ఆర్ పాలెం గ్రామానికి చెందిన చింతగుంపల మాల్యాద్రి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాల్యాద్రి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదే మండలంలో జంపాలవారిపాలెం గ్రామానికి చెందిన తోపూరి ప్రసాద్ ఇటీవల మరణించగా, వారి ఇంటికి కూడా వెళ్లి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.